# ఇల్లాలు పాటలు - యజమాని పాట్లు

రచన ; మాస్టర్ రవి.



ఎలాగూ వచ్చాను కదాని, పాతమిత్రుడు ప్రసాదరావు ఇల్లు వెతుక్కుంటూ వెళ్ళాను. అదృష్టవశాత్తూ ఆవేళ ఆదివారమేమో, ఆ మహానుభావుడు ఇంట్లోనే వున్నాడు. వెళ్ళగానే రెండుచేతులా ఆహ్వానించాడు. ఇద్దరం చాలాకాలమై కలుసుకున్నామేమో, వాడి ఆఫీసుగదిలో కబుర్లకు దిగాం. ఓ పది నిమిషాల తర్వాత వాడు '...ఇదిగో ఓసారి ఇలారా' అంటూ పిలిచాడు. చేతులు పమిటి చెంగుకు తుడుచుకుంటూ ఒకామె వచ్చి, కొత్తవాణ్ణైన నన్నుచూసి, భుజం మీంచి పమిటి కప్పుకుని నిల్చుంది. 'వీడు మనవాడే. సత్యనారాయణ వర్మ అనీ-నీకు అప్పుడప్పుడు జెప్తూంటానే వాడేవీడు. దారితప్పి వచ్చాడుగానీ, తొందరగా ఓ రెండు కప్పుల కాఫీ తీసుకురా' అని నా వేపుతిరిగి 'ఈవిడేరా మా ఆవిడ, పేరు వైదేహి-' అంటూ ఆవిణ్ని పరిచయం కూడా చేశాడు, ఆమె వెళ్ళిపోయింది.

కొద్దినిమిషాల తర్వాత, ఇంట్లోంచి 'ము...మ్ము.. మ్ము...మ్ముద్దంటే చేదా...నీకా వుద్దేశం లేదా...' అంటూ సన్నగా పాట మొదలై, మంద్రమంద్రంగా ఎక్కువైంది. నే నంతగా చెవులు పారేసుకో లేదుగానీ, మావాడు మాత్రం, కాస్త ఇబ్బందిగా కుర్చీలో అటూ ఇటూ కదలసాగేడు.

సినిమా[redacted] లాగ ఆమె పాడేసి, అలిసిపోతూ, చక్కని ట్రేలో, చక్కని రెండుకప్పుల కాఫీ-సాఫీగా తెచ్చి టేబిల్‌మీద పెట్టేసి వెళ్ళిపోయింది. మావాడు, భార్యామణి వేపు కొరకొరా చూడ్డం. ఆమె తేచూళ్ళేదుగాని, నాకళ్ళ పడకపోలేదుకద్దా!

రైటే మావాడి బాధనే నర్థంచేసుకోగల్ను. ఆఫీసు గదిలో భర్త ఎవరితోనో మాట్లాడుతూంటే, ఇంటిది, వంటింటి గదిలోనుండి, అసభ్య సినిమా సంగీతం ప్రసారం చేస్తూంటే, అది ఆ వచ్చిన పెద్దమనిషి చెవిలో కూడా పడుతూంటే-ఖర్మ-ఆ భర్త మహాశయుడికి ఎలా వుంటుంది?-సరిగ్గా అదే సందిగ్ధంలో పడ్డాడు మావాడు.

ఆ తర్వాత 'తప్పే లేదురా...బులబాటం తీర్చుకుంటే తప్పులేదురా' అనే పాట 'మగరాయుడా రార...బిగి కౌగిలీ నీర-' అనేపాట ఇలా రెండుమూడు ప్రసారాలు జరిగాయ్.

మావాడు మరి భరించలేక 'ఇప్పుడే వస్తా' నని, ఇంట్లోకి వెళ్ళి, ఆమెని [redacted]లించినట్టున్నాడు. వాడేం మందలించాడో నాకు వినిపించలేదు గానీ, ఆవిడ మాత్రం 'ఖర్మ...సినిమా పాటలు పాడుకోవడానికి కూడా వీల్లేదు-' అంటూ విసుక్కోవడం మాత్రం స్పష్టంగా వినబడింది.

అవిడ అంటే అర్థంచేసుకుంది గాని, ఆ పాటల్లోఎంతెంత అశ్లీలమైనఅర్థాలున్నాయో, అవి పరాయి మగాడిలో ఎన్నెన్ని ఆలోచనల్ని రేపుతాయో మాత్రం గ్రహించలేక పోయింది. ఇది చాలా దురదృష్టకర పరిస్థితి.

సినిమాపాటలు పాడుకోవద్దని ఎవరంటారు. గానీ సమయా సమయాలు తెలుసుకుని ప్రవర్తించడం మంచిది.

ప్రతివిషయాన్నీ అనుకరించే-పిల్లల ఎదురుగా 'ఎట్లా పుడతారే పిల్లలు ఎట్లాపుటతారే-' అని గాని తరుచూ ఇల్లాలు పాడుతూంటే ఎంత అసహ్యాకరంగా వుంటుంది. అదే పాట తిరిగి ఆ పిల్లలు, ఇంటికివచ్చేవారి ముందు పాడితే ఎంత అసభ్యంగా వుంటుంది?

పేరంటానికి వెళ్లినప్పుడో, అత్తగారు సరదాకి ఏదేనాపాడమన్నప్పుడో 'నిషాలో... నువ్వు-నిషాలో...నేను...గులాబీరంగుల పెదవులు-నువు కోరితే ఇంద్రపదవులు-' అని పాడితే అది మర్యాదా?

ఏ జీతాల్రోజునో, ఏ ఆఫీసరు పొగిడిన రోజునో, వుషారుగావున్న శ్రీవారు, ఏకాంతంలో-ఏదేనా పాడమంటే, గొంతె సవరించుకుని-'మసిపిని బ్రహ్మయ్య - మట్టితో చేసెనయ్-' అని మొదలు పెడితే, ఆ బ్రాహ్మడేం కావాలి?

ఆలాగే పిల్లాడు 'అమ్మ...ఏదేన పాడవే' అంటే, యల్లారీశ్వరి గొంతులో 'కొంటెకుర్రోడే-నా-కొంగులాగేడే...ఓయమ్మో అమ్మమ్మో.' అంటూ మొదలుపెట్టడం ఏం భావ్యం?.

అంచేత, నే న్చెప్పవచ్చే దేమంటే-

సినిమాపాటల్లో ఎక్కువభాగం అసభ్యకరమైనా వేటిగా, ఆణిముత్యాల్లాంటివి కూడా లేకపోలేదు. ఎంచుకుని, మంచి మంచివి పాడినా, పాడుకున్నా అందమూ-ఆనందమూను!



మా హృదయపూర్వకమైన దీపావళి అభినందనలు
బనియన్ల తయారీలలో
మాదొక ప్రత్యేకత.
అందుకే....
టిప్ టాప్ బనియన్లు
నాణ్యమునకు ప్రసిద్ధి చెందియున్నది.
*
దీపావళి పండుగకు ''టిప్ టాప్''
బనియన్లు కొని ధరించి ఆనంది...
: తయారించువారు :
Phone : 885
TIP TOP HOSIERY MFRS,
35/28, DHARAPURAM ROAD: TIRUPUR-4.